APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 65 | జూలై 27 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## సీజేపీ రాజకీయ పార్టీగా మారుతుందా.. సమాధానం ఏంటంటే..

దేశ రాజధాని ఢిల్లీలో చేసిన పోరాటంలో కాక్రోచ్ జనతా పార్టీ విజయం సాధించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. తమ ప్రధాన డిమాండ్ నెరవేరిన నేపథ్యంలో నిరసనలను విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ఇక, తర్వాత ఏంటి? సీజేపీ పూర్తి స్థాయి రాజకీయ పార్టీగా మారుతుందా? ఈ ప్రశ్నకు సీజేపీ ప్రతినిధులు ఆశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ సమాధానం చెప్పారు ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ మాట్లాడారు. 'పూర్తిస్థాయి రాజకీయాల్లోకి వస్తారా' అని అడిగినప్పుడు , 'భారతదేశంలో దేనికీ కాదనకూడదని నా అభిప్రాయం' అని అశుతోష్ రాంకా అన్నారు. అయితే తమ ఉద్యమం అధికారాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రారంభించలేదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, పరీక్షల సంస్కరణలు, విద్యార్థులకు న్యాయం కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు

## స్కూల్‌కు వెళ్లిన బాలికల మిస్సింగ్..

సంగారెడ్డి జిల్లా : జిల్లాలోని ఇస్నాపూర్‌లో నలుగురు విద్యార్థినులు అదృశ్యం కావడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. బీహార్‌కు చెందిన ఈ కుటుంబాలు ఉపాధి నిమిత్తం ఇస్నాపూర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. అదృశ్యమైన బాలికలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఈ నెల 23వ తేదీన ఎప్పటిలాగే స్కూల్‌కు వెళ్తున్నామని చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన విద్యార్థినులు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. మొదట బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. తల్లిదండ్రులు సంబంధిత ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విచారించగా.. ఆ రోజు ఆ నలుగురు విద్యార్థినులు పాఠశాలకు అసలు హాజరుకాలేదని స్కూల్ సిబ్బంది వెల్లడించారు. దీంతో అనుమానాలు మరింత పెరగడంతో పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ అయిన విద్యార్థినులను కుష్బూ కుమారి (16), మహిమా కుమారి (12), రోజా కుమారి (12), ప్రియా కుమారి (12)గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు బాలికల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

## అస్సాంలో వరద బీభత్సం..

### 66కు చేరిన మృతుల సంఖ్య..



శివసాగర్, చరైదేవ్, జోర్హాట్, దిబ్రుగఢ్, గోలాఘాట్, నాగావ్ జిల్లాలు వరదల వల్ల తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వీటిలో శివసాగర్ జిల్లాలోనే సుమారు 2.9 లక్షల మంది, చరైదేవ్‌లో 1.9 లక్షల మంది, జోర్హాట్‌లో 1.3 లక్షల మందికి పైగా వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా కొన్ని ప్రాంతాల్లో వరద నీరు తగ్గినా, అనేక గ్రామాలు ఇంకా నీట మునిగే ఉన్నాయి. వేలాది మంది సహాయ శిబిరాల్లోనే ఆశ్రయం పొందుతున్నారు వరద బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సహాయక చర్యలను కొనసాగిస్తోంది. బ్రహ్మపుత్రతో పాటు పలు ప్రధాన నదులకు వరదలు రావడంతో రహదారులు, వంతెనలు, వ్యవసాయ భూములు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంటలకు భారీ నష్టం వాటిల్లగా, అనేక కుటుంబాలు తమ ఇళ్లు కోల్పోయాయి. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్న కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చింది.

## స్పెయిన్-ఫ్రాన్స్ సరిహద్దులో కార్చిచ్చు బీభత్సం



ఫ్రాన్స్‌లోని బోర్డో నగర పరిసరాల్లో మంటలు అత్యంత తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. గిరోండ్, లాండెస్ ప్రాంతాల నుంచి సుమారు 1.97 లక్షల మందిని ఖాళీ చేయించారు. మంటల తీవ్రత కారణంగా కొన్ని ప్రాంతాల్లో రవాణా సేవలను నిలిపివేశారు. ప్రజల కోసం తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంటలను అదుపు చేసేందుకు సైనిక విమానాలు, అగ్నిమాపక హెలికాప్టర్లను రంగంలోకి దింపారు స్పెయిన్‌లో మాడ్రిడ్‌కు పశ్చిమాన అడవిలో చెలరేగిన మంటలు వేగంగా విస్తరిస్తున్నాయి. సుమారు 70 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దట్టమైన పొగతో మాడ్రిడ్‌లో గాలి నాణ్యత తీవ్రంగా దెబ్బతింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. ఈ కార్చిచ్చు వల్ల వాలెన్సియా ప్రాంతంలో ఒక వ్యక్తి మరణించినట్లు అధికారులు వెల్లడించారు వాతావరణ మార్పులు, తీవ్రమైన వేడి తరంగాలు, దీర్ఘకాలిక కరువు పరిస్థితులే ఈ కార్చిచ్చు తీవ్రతకు ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. గాలుల వేగం తగ్గితేనే మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. యూరప్‌లోని పలు దేశాలు అగ్నిమాపక విమానాలు, సిబ్బందిని పంపించి సహాయ చర్యల్లో భాగం అవుతున్నాయి.

## నేపాల్ ప్రభుత్వం యూటర్న్..

కొద్ది రోజుల క్రితం ఈ వివాదాస్పద మ్యాప్‌ను కొత్త రూ.1 నాణెం నుంచి తొలగించి, దాని స్థానంలో ప్రాచీన బౌద్ధ మఠం చిత్రాన్ని ఉంచే ప్రతిపాదనకు నేపాల్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో భారత్-నేపాల్ సంబంధాల్లో ఉద్రిక్తతలు తగ్గే అవకాశముందని భావించారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంతో, నేపాల్ రాష్ట్రీయ బ్యాంక్ వివాదాస్పద మ్యాప్‌తోనే కొత్త రూ.1 నాణేన్ని ముద్రించనున్నట్లు ప్రకటించింది కాలాపాని, లిపులేఖ్, లింపియాధురా ప్రాంతాల గురించి నేపాల్, భారత్ మధ్య 2020 నుంచి వివాదం కొనసాగుతోంది. ఈ ప్రాంతాలు తమ భూభాగంలోనివని నేపాల్ వాదిస్తోంది. ఈ మూడు ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ చెబుతోంది. ఈ సమస్యను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకుందామని భారత్ సూచిస్తోంది కాగా, నేపాల్ కేంద్ర బ్యాంకు నిర్ణయంపై భారత్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. అయితే ఈ పరిణామం భారత్-నేపాల్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు భావిస్తున్నారు.




# కార్గిల్ విజయ్ దివస్.. అమరవీరులకు చంద్రబాబు, పవన్ నివాళి..




అమరావతి: కార్గిల్ విజయ్ దివస్-2026 సందర్భంగా అమరవీరులకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు. కార్గిల్ యుద్ధంలో వారు చూపిన ధైర్యసాహసాలు, పోరాడిన తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశం కోసం అమరవీరులు చేసిన పోరాటం, త్యాగాలను స్మరించుకున్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ మేరకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఎక్స్ వేదికగా నివాళులు అర్పిస్తూ పోస్టులు పెట్టారు. 'తమ అసాధారణ ధైర్యసాహసాలతో భారతదేశానికి విజయాన్ని సాధించిన వీర సైనికులకు మనం ఘనంగా నివాళులర్పిస్తున్నాము. దుర్భేద్యమైన భూభాగం, అంతులేని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, వారు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి దృఢంగా నిలబడ్డారు. వారి మహోన్నత త్యాగం, సాటిలేని వీరత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూ దేశభక్తికి, జాతీయ గర్వానికి శాశ్వత చిహ్నంగా నిలుస్తున్నాయి' అంటూ చంద్రబాబు పోస్టు చేశారు. 'కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అసాధారణ శౌర్యం, అత్యున్నత త్యాగంతో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడి, త్రివర్ణ పతాక గౌరవాన్ని నిలబెట్టిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నా. కార్గిల్ కేవలం యుద్ధ విజయం మాత్రమే కాదు.. అది ధైర్యం, త్యాగం, భారతదేశ అఖండ స్ఫూర్తికి ప్రతీక. కార్గిల్ మంచు శిఖరాలపై ధైర్యవంతులైన సైనికులు అసాధ్యమైన సవాళ్లను ఎదుర్కొని, మన పవిత్ర మాతృభూమిలోని ప్రతి అంగుళాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఓ భారతీయ సైనికుడి ధైర్యం కంటే గొప్పది ఏదీ లేదని ప్రపంచానికి చాటి చెప్పారు. మనం జీవించే ప్రతి ప్రశాంతమైన రోజు, వెంబడించే ప్రతి కల, ఆస్వాదించే ప్రతి అవకాశం వారి త్యాగం అనే పునాదిపైనే నిలబడి ఉన్నాయి. కార్గిల్ కేవలం చరిత్రలోని ఒక అధ్యాయం మాత్రమే కాదు.. అది దేశభక్తి, కర్తవ్యం, దృఢ సంకల్పం, నిస్వార్థ సేవకు నిదర్శనం. విజయాన్ని సాధ్యం చేసిన సైనికులందరినీ భారత్ స్మరించుకుంటుంది. జై హింద్' అంటూ పవన్ పేర్కొన్నారు.

# సైన్యానికి పదవుల పండుగ

## సీరియస్ గానే పవన్ ఫోకస్ !



జన సైన్యాన్ని బలోపేతం చేయడం దిశా నిర్దేశం చేసి రంగంలోకి దింపడం లక్ష్యంగా జనసేనాని పవన్ కళ్యాణ్ గట్టిగా పనిచేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారందరికీ పదవులు పంపిణీ చేయాలని పవన్ దృఢ సంకల్పంతో ఉన్నారు. ఎవరైతే పార్టీ జెండా పట్టి జనంలో నిలిచి పోరాడుతున్నారో ఎవరైంతే గాజు గ్లాస్ చేత బట్టి పార్టీ పట్ల అపరిమితమైన అభిమానాన్ని చాటుకుంటూ అంకితభావంతో పనిచేస్తున్నారో వారికి పార్టీ పరంగా తగిన హోదా గౌరవం ఇచ్చి ప్రోత్సహించాలని పవన్ చూస్తున్నారు. దాంతోనే ఆయన కుడి భుజానికి ఆపరేషన్ జరిగి గాయం ఇంకా మానకుండా ఇబ్బందిపెడుతున్నా మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో కూర్చుని మరీ అర్హులైన వారి జాబితాను తానే స్వయంగా ఎంపిక చేస్తున్నారు. ఇదిలా ఉంటే జనసేన గత నెలలో ప్రతీ జిల్లాలో పార్టీ పరిశీలకులను నియమించి మరీ అర్హులైన పార్టీ నేతల నుంచి పార్టీ పదవుల కోసం దరఖాస్తులను కోరింది. దాంతో వెల్లువలా దరఖాస్తులు వచ్చిపడ్డాయి. పెద్ద ఎత్తున సైన్యమంతా తమ అర్హతలను పొందుపరుస్తూ కేంద్ర కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాయి. దీంతో మొత్తంగా ఉన్న 28 జిల్లాల నుంచి 36 వేల పై చిలుకు దరఖాస్తులు వచ్చాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వీటి నుంచి కమిటీల ఎంపిక ప్రక్రియను స్వయంగా పవన్ కళ్యాణ్ చేపట్టడం విశేషం. పార్టీ కోసం గట్టిగా పనిచేసే వారిని కమిటీలలో నియమించడం ద్వారా సంస్థాగతంగా జనసేనను పూర్తి స్థాయిలో బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ నిర్ణయించారని అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అసెంబ్లీ మండల, గ్రామ కమిటీలను జనసేన పూర్తి చేస్తుందని అంటున్నారు. దీనిని ఆగస్టు 14 డెడ్ లైన్ గా పెట్టుకుంది అని అంటున్నారు. ఆగస్టు 15న జనసేన కొత్త కమిటీలతోనే జెండా పండుగను ఎక్కడికక్కడ చేయించాలని కూడా జనసేన అధినాయకత్వం గట్టిగా నిర్ణయించింది అని అంటున్నారు. అందుకే పవన్ తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా పార్టీ ఆఫీసులో ఈ పని మీద పూర్తిగా ఫోకస్ పెట్టారని అంటున్నారు. దేశానికి జెండా పండుగ ఎంతో గొప్పదని ఆ రోజున పార్టీకి కూడా పండుగను తీసుకుని రావాలని పదవుల పంపిణీతో సైన్యంలో ఆనందం కనిపించాలని జనసేన చూస్తోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే గ్రౌండ్ లెవెల్ లో జనసేన గట్టిగా నిలబడాలని చూస్తోంది. దానికి పార్టీ పదవులు పంపిణీ చేసి కమిటీలను పంచాయతీ వార్డు నుంచి పార్లమెంట్ దాకా ఏర్పాటు చేస్తే బాధ్యులైన నాయకత్వంతో జనసేన ఎక్కడికక్కడ జెండా ఎగరవేస్తుందని కూడా పార్టీ ఆలోచిస్తోంది. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు ఆ తరువాత మూడేళ్ళలో వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేనను పటిష్ఠం చేసుకుంటే పార్టీ పదికాలాలు నిలుస్తుందని అధికారానికి మరింత చేరువ అవుతుందని భావిస్తున్నారు. అందుకే ఈ భారీ కసరత్తు అని అంటున్నారు. మొత్తానికి జనసేనలో పదవుల పండుగ వాతావరణం కనిపిస్తోంది.

### ఇక ఒత్తిడి రాజీనామాలే తస్మాత్ జాగ్రత్త !

నైతిక రాజీనామాలు చేస్తే వారికీ పార్టీకీ కూడా ఎంతో కొంత గౌరవం పెరుగుతుంది. అయితే ఆ పని చేయకుండా రాజకీయ లాభ నష్టాలు లెక్క వేసుకుంటూ తమదైన వ్యూహాలు




అమలు చేస్తూ పోతే మాత్రం అవి చివరికి ఒత్తిడి రాజీనామాల దాకా వస్తాయి. అపుడు రాజీనామా చేసినా ఎవరూ పట్టించుకునే పరిస్థితి ఉండదు, విజయం మాత్రం వేరే వారిది అవుతుంది. ఇపుడు కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ది అదే పరిస్థితి. ఆయన రాజీనామా చేశారు. ఎపుడు అంటే రెండున్నర నెలలు ఆలస్యంగా. నీట్ ప్రశ్నా పత్రం లీకేజి అయింది మే 12న. అంతకు ముందు మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షా పత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో మే 12న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆ పరీక్షను అధికారికంగా రద్దు చేసింది. రాజకీయాలు అనే కాదు ఏ విషయం మీద అయినా చాన్స్ అన్నది మన చేతిలో ఉన్నపుడే సరైన నిర్ణయం తీసుకుంటే ఆ క్రెడిట్ ఎంతో కొంత దక్కుతుంది. అలా కాకుండా అవతల కోర్టులోకి బాల్ వెళ్ళాక వారు బలంగా విసిరాక ఇక దానికి జవాబు చెప్పే క్రమంలో కానీ లేదా అనివార్యంగా కానీ చేసే రాజీనామాల వల్ల ఉపయోగం ఉండదు. ఇదే ఇపుడు ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో జరిగింది. ఆయన ఎందుకో రాజీనామాకు దూరంగా ఉండిపోయారు. బహుశా విద్యార్థుల ఉద్యమాన్ని లైట్ తీసుకోవచ్చు, లేదా తమ పార్టీ పెద్దల ఆలోచనల మేరకు కూడా నడచుకుని ఉండవచ్చు. అయితే ఇపుడు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వల్ల పార్టీ ప్రభుత్వానికి తాత్కాలికంగా ఇబ్బంది అయినా ముందుకు సాగిపోతాయి. కానీ అసలైన భారీ నష్టం మాత్రం ధర్మేంద్ర ప్రధాన్ కే జరిగింది అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఆయన రాజకీయం పూర్తిగా డోలాయమానంలో పడింది అని అంటున్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం పౌర విజయం. ఒక విధంగా విద్యార్థులు యువత అంతా కలసి బలమైన పోరాటం నిమించి ఈ రకంగా చేయగలిగారు. అయితే ఈ విషయంలో రాజకీయ పార్టీలు చేరి మద్దతు ఇవ్వడం వేరే కోణంలో చూడాలి. రాజకీయ పార్టీలు వేళ్ళు అన్నీ ఎదుటి వారి మీదనే ఉంటాయి. తన దాకా వచ్చేసరికి మాత్రం అవి ముడుచుకుపోతాయి. ఈ రోజున విద్యార్థుల ఉద్యమానికి కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు మద్దతు ఇవ్వవచ్చు. రేపటి రోజున తమకు కూడా అలాంటి సంకట పరిస్థితి వస్తే రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్న అంతర్గత సందేశాన్ని అవి విస్మరిస్తున్నాయని అంటున్నారు. పౌర సమాజానికి ఎవరైనా ఒక్కటే. వారు వీరు అయినా రేపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇలాంటి ఘటనలు జరిగినా విద్యార్థులు ఇదే తీరున ఉద్యమిస్తారు అన్నది అయితే మరవరాదు అని అంటున్నారు. అందుకే పాలకులు ఎపుడూ అలెర్ట్ గా ఉండాల్సిందే అన్నది తాజా ఉదంతం స్పష్టం చేసింది అని అంటున్నారు. ఒకరికి నైతిక పాఠాలు చెప్పినంత ఈజీ కాదు ఎవరికి వారు పాటించడం. ఈ రోజున కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. వేలెత్తి చూపించవచ్చు. రేపు ఇంకొకరు రావచ్చు. అంతే కాదు వివిధ రాష్ట్రాలలో అనేక ప్రభుత్వాలు ఉన్నాయి. అవి కూడా ఇపుడు తగిన జాగ్రత్తలతో ఉండాలి. ఎందుకంటే గతంలో జరిగే పోరాటాలు అన్నీ రాజకీయ పార్టీల నుంచి వచ్చేవి. ఇపుడు కొత్తగా పౌర సమాజం ఎలుగెత్తుతోంది. అందుకే స్పందన కూడా భారీగా వస్తోంది. అంటే జవాబుదారీతనం మరింతగా పెరగాల్సి ఉంది అన్న మాట. దాని కంటే ముందు పాలకులు అత్యంత జాగరూకతతో ఉండాల్సిందే. ఎందుకంటే వేల కోట్ల కళ్ళు తమను నిరంతరం గమనిస్తున్నాయన్నది గుర్తు పెట్టుకుంటే వారికే మేలు. తద్వారా సమాజానికి కూడా మేలు జరుగుతుంది.

# జేఎస్జేడీ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు..

బిహార్: జన శక్తి జనతా దళ్ (జేఎస్జేడీ) అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్‌కు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. పాట్నాలో నీట్ పేపర్ లీక్ అంశంపై శనివారం విద్యార్థులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సాయంత్రం దక్ బంగ్లా చౌరాహా సమీపంలో అదుపులోకి తీసుకుని అర్ధరాత్రి దాటిన తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచారు. దీంతో ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను బేయూర్ సెంట్రల్ జైలుకు తరలించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారం, ఢిల్లీలో విద్యార్థుల అణచివేత వంటి చర్యలను నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు, సామాజిక సంస్థలు శనివారం బిహార్ బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో పాట్నా రోడ్లపైకి వేలాది మంది విద్యార్థులు, యువత వచ్చారు. ఈ సందర్భంగా నిరసనకారులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పరిస్థితి ఉద్రిక్తంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు వాహనాలపై నిరసనకారులు దాడి చేశారు. వాటిని ధ్వంసం చేసి తలగబెట్టారు. ట్రాఫిక్ లైట్లను సైతం పగలకొట్టారు. ఈ సమయంలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా జేఎస్జేడీ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ నిరసనలో పాల్గొన్నారు. విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు ఆయన పాట్నాలోని రామ్ గులామ్ చౌక్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తేజ్ ప్రతాప్ డిమాండ్ చేశారు. వారి డిమాండ్లు న్యాయమైనవేనని, తమ పార్టీ వారికి అండగా ఉంటుందని చెప్పారు. అవసరమైతే విద్యార్థులు, యువత కోసం ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. రామ్ గులామ్ చౌక్‌కు చేరుకున్న పోలీసులు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను అదుపులోకి తీసుకుని గాంధీ మైదాన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఆయనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, నేడు కోర్టుకు సెలవు కావడంతో సోమవారం బెయిల్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తేజ్ ప్రతాప్ తరఫు న్యాయవాది తెలిపారు.



# ఈ ఎన్నికలు పదవులు కోసం కాదు కార్మికుల హక్కులు రక్షణ కోసం

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు




రాజమండ్రి, జూలై 26 జి ఎస్ బి వార్త : మన పేపర్ మిల్ అభివృద్ధిలో మన కార్మికుల చెమట, శ్రమ, త్యాగం ఎంతో ఉందని కానీ దానికి తగ్గ కార్మికుల అగ్రిమెంట్ మాత్రం లేదని ఈ ఎన్నికలు పదవులు కోసం కాదని కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పేర్కొన్నారు శనివారం రాత్రి ఆంధ్ర పేపర్ మిల్ వద్ద ఈ నెల 29 న జరిగే గుర్తింపు కార్మిక ఎన్నికల ప్రచారంలో భాగంగా యునైటెడ్ ఫ్రంట్ జనరలబడి సమావేశం ఆర్ ఎస్ నాయుడు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ యంత్రాలు పనిచేయడానికి ముందు కార్మికుడి చేతులు పనిచేయాలి. సంస్థ అభివృద్ధి చెందాలంటే కార్మికుడి కుటుంబం కూడా సంతోషంగా ఉండాలి అంటే పేపర్ మిల్ కార్మికులందరూ యునైటెడ్ ఫ్రౌంట్ గుర్తు ఉదయించిన సూర్యుడు పై ఓటు వేయాలని అన్నారు ఈ ఎన్నికలు కేవలం పదవుల కోసం జరిగే ఎన్నికలు కావు. మన హక్కుల కోసం... మన గౌరవం కోసం... మన భవిష్యత్తు కోసం జరిగే ఎన్నికలు అని అన్నారు కార్మికులందరూ మమ్మలని అఖండ మెజారిటీతో గెలిపించాలని మధు పిలుపు నిచ్చారు కార్మికుల సమస్యలు వచ్చినప్పుడు యాజమాన్యం ముందు ధైర్యంగా నిలబడే ప్రతినిధులు మనకు కావాలి. కార్మికుల గొంతుకను బలంగా వినిపించే నాయకత్వం కావాలి. కార్మికుల మధ్య ఐక్యతను కాపాడే సంఘం కావాలి ఆ సంఘం మా ఫ్రంట్ అని ఉదయించిన గుర్తు పై ఓటు వేయాలని కోరారు

# వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 28న కాకినాడలో భారీ నిరసన ర్యాలీ ...

### డీఎస్సీ స్కాంపై సీబీఐ విచారణకు డిమాండ్




కాకినాడ సిటీ జూలై 26 జి ఎస్ బి వార్త : డీఎస్సీ నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన కాకినాడ జిల్లా కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. ఆదివారం కాకినాడలోని పార్టీ కార్యాలయంలో ర్యాలీకి సంబంధించిన గోడపత్రికను (పోస్టర్) వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షుడు తోట శ్రీ రాంజీ (రాంజీ) మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించిన ఆయన, దీనిపై నిష్పాక్షిక దర్యాప్తు కోసం వెంటనే సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవసారానికి పూర్తి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా యువజన విభాగం నాయకులు రాగిరెడ్డి అరుణ్ కుమార్ (బన్నీ) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుని నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అలాగే విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతిని తక్షణమే అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎంజైక్ కిషోర్ కుమార్ (కిషోర్), మాట్లాడుతూ డీఎస్సీ పేపర్ లీకేజ్ పై సమగ్ర దర్యాప్తు జరిపించేంతవరకు వైయస్సార్సీపి పోరాటం ఆగదని కాంగ్రెస్ఈ నెల 28న నిర్వహించనున్న ఈ నిరసన ర్యాలీలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ బాధితులు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడాల గౌతమ్ తేజ, పూసల అనిల్, గన్నవరపు రాజేష్, యాసలపు పవన్, మిడిమళ్ళ కుమార్, సూర్యకాంత్, సాయి పవన్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ది.రాజమండ్రి ప్రెస్ క్లబ్‌ను సందర్శించిన కంబాల

### ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కంబాల

రాజమహేంద్రవరం జులై 26 జి ఎస్ బి వార్త : విశ్వహిందూ దర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు శనివారం తూర్పుగోదావరి జిల్లా, ది.రాజమండ్రి ప్రెస్ క్లబ్‌ను సందర్శించారు. ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన కంబాల శ్రీనివాసరావు గారిని సభ్యులు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేసి, సత్కరించి, మెమోంటో అందజేశారు. ఇటీవలే జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్యవర్గ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు గారు శుభాకాంక్షలు తెలుపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత దృష్ట్యా వారి హెల్త్ ఇన్సూరెన్స్ కోసం రూ. 1.50 లక్షలు విరాళం చెక్కును కార్యవర్గ సభ్యులకు అందజేశారు. ఈ సందర్బంగా కంబాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న, జర్నలిస్టు సేవలు అభినందనీయమన్నారు. ప్రజల సమస్యను వెలుగులోకి తీసుకురావడం కోసం నిరంతరం కష్టపడుతున్న జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, వారి కుటుంబ సంక్షేమానికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయించడం కోసం ముందుకు రావడం జరిగిందన్నారు.. భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి సహాయ, సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.










# వైభవంగా శ్రీసత్యదేవుని "రధ(ప్రాకార)సేవ".



అన్నవరం,(జి ఎస్ బి వార్త),జులై - 26 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ సత్యదేవుని రధ (ప్రాకార) సేవ ఆదివారం ఉదయం 10 గంటల నుండి వైభవంగా నిర్వహించారు. ముందుగా అర్చకులు కంచుభట్ల సాయిరాం శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పములతో అలంకరించి రధవాహనంపై ఆశీనులు గావించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం పాలకమండలి సభ్యులైన దాతలు మట్టే సత్యప్రసాద్, ఎం ఎస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రధసేవ జరిగినందసేపూ కోలాట నృత్యంతో మహిళలు అనుసరించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ పెండ్యాల భాస్కర్,వేధపండితులు చిట్టి శివ, గొల్లపల్లి ఘనాపాటి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీసత్యదేవుని నిత్యాన్నదాన పధకానికి రూ. 100,000/- విరాళం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 26 : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి ఆదివారం దాత లక్ష రూపాయలు విరాళం సమర్పించారు. కొత్తపేట ప్రాంతవాసులు రామ నాగ కళ్యాణ్ కుమార్, అన్నపూర్ణ దంపతులు స్వామివారి నిత్యాన్నదాన పథకానికి రూ. 1,00,000/- విరాళం దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావుకు అందజేసి ప్రతీ ఏడాది ఆగస్టు 13 తేధీన తమ పేరుతో అన్నదానం చేయాలని కోరారు. దాతలను ఈఓ అభినందించి సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు

# డీఎస్సీ అక్రమాలపై రాజకీయ దుమారం..

### లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ పార్టీ డిమాండ్.

### వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, అధికార ప్రతినిధి గుల్లా ఏడుకొండలు.



గోకవరం జూలై 26.జి స్ బి వార్త : ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ (జిల్లా ఎంపిక కమిటీ) నియామకాల వ్యవహారం రాజకీయంగా మరోసారి చర్చనీయాంశమైంది. డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుల్లా ఏడుకొండలు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌పై తీవ్ర విమర్శలుచేశారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుల్లాఏడుకొండలు మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివి డీఎస్సీ పరీక్షలు రాస్తున్నారని, అయితే ఆ అవకాశాలను కొందరికే కట్టబెట్టారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. డీఎస్సీ ప్రక్రియలో నిబంధనలను పక్కనపెట్టి గోప్యతను దెబ్బతీసి అనర్హులకు ఉద్యోగాలు కల్పించారన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నుంచి నియామకాల వరకు జరిగిన అక్రమాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధారాలతో ప్రజల ముందుంచారని ఆయన పేర్కొన్నారు. జీవో నంబర్ 4, 47 ఆధారంగా నియామకాలు చేపట్టి, అనంతరం జీవో నంబర్ 56 ద్వారా నిబంధనలను మార్చడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు.

మంత్రి నారా లోకేష్ ఎలాంటి తప్పు చేయకపోతే రాజీనామా చేసిసీబీఐవిచారణకు అంగీకరించాలని, అలా చేయడంలో భయం ఎందుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకూడాఈవ్యవహారంలో స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ వల్ల నష్టపోయిన అభ్యర్థుల ఆవేదనను ప్రభుత్వం గుర్తించాలని, అవసరమైతే మెగా డీఎస్సీని పూర్తిగా పారదర్శకంగాతిరిగినిర్వహించాలని వైఎస్సార్‌సీపీకోరింది. ప్రభుత్వంనిరుద్యోగులకు న్యాయం చేయకపోతేయువతతోకలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గుల్లా ఏడుకొండలు హెచ్చరించారు.

# మాజీ ఎంపీ బుచ్చిమహేశ్వరరావును పరామర్శించిన ఎంపీ హరీష్ బాలయోగి...

అమలాపురం జూలై 26( జి ఎస్ బి వార్త ) డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపీ అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పరామర్శించారు ఆయన వెంట కోనసీమ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు గుత్తుల సాయి, ఉపాధ్యక్షులు గంధం పల్లం రాజు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు



# కణుపూరులో కంబాల కానుక వనితల వేడుకకు అపూర్వ స్పందన..

### 1400 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలు..




కోరుకొండ జులై 26 (జి ఎస్ బి వార్త) : రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కణుపూరు గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన, కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు మహిళలు హరతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు ఘన స్వాగతం పలికి, గజామాలతో సత్కరించారు. గ్రామంలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి మహిళల నుంచి అపూర్వ స్పందన లభించింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంబాల శ్రీనివాసరావు 1400 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళామూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మన దేశాన్ని విభజించి, పాలించాలనే ఉద్దేశంతో కొంతమంది స్వార్థపరులు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటున్న మన మధ్య కుల,మతాల చిచ్చుపెట్టి విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విదేశీయులు సైతం ఆచరిస్తున్నారని, మనం వాటిని విస్మరిస్తున్నామన్నారు. మన భారతదేశం విశ్వగురువు అన్నారు. మనమందరం కలిసికట్టుగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా 'సీడ్ బాల్స్' పంపిణీ డ్రైవ్




కాకినాడ సిటీ జూలై 26 జి ఎస్ బి వార్త : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా అటవీ శాఖాధికారి (ఐఖీూ) ఎన్. రామచంద్రరావు పిలుపునిచ్చారు.

?కాకినాడ నగరంలోని స్థానిక చేయూత భవన్‌లో చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో 'సీడ్ బాల్స్' (విత్తన బంతులు) ప్రిపరేషన్ డ్రైవ్ నిర్వహించారు. చేయూత చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు ఎం. రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, డిఎఫ్ఓ ఎన్. రామచంద్రరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు పెద్ద ఎత్తున చెట్లను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా చేయూత చారిటబుల్ సొసైటీ ముందుకు వచ్చి సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. చేయూత రవి మాట్లాడుతూ చెట్లు నాటడం అంటే భూమికి ప్రాణం పోయడం ఒక సీడ్ బాల్ తయారు చేయడం అంటే భవిష్యత్తుకు ఆశను నాటడం అని నినాదంతో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సుమారు 10,000 సీడ్ బాల్స్ ప్రిపరేషన్ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం తాము చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ మెరుగైన పచ్చటి వాతావరణం అందించడమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సీట్ బాల్చడం నిపుణుల పరిరక్షణలో అత్యంత శాస్త్రీయ పద్ధతిలో సిద్ధం చేసామని ఈ తయారైన విత్తన బంతులను డ్రోన్లు మరియు ఇతర సులభతర మార్గాల ద్వారా వివిధ ప్రాంతాలు ఖాళీ స్థలాల్లో అటవీ ప్రాంతాలు కొండ ప్రాంతాలు మరియు కోస్టల్ తీర ప్రాంతాల ఏరియాలో వెదజల్లడానికి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే నెల రెండో తారీకు స్నేహితుల దినోత్సవం సందర్భంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత చారిటబుల్ సొసైటీ సభ్యులు, విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే "బత్తుల"ను కలిసిన పొగాకు రైతులు..

జూలై 26 (జి ఎస్ బి వార్త) : సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి పొగాకు రైతుల సమస్యలను తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పొగాకు రైతులు. రాజానగరం నియోజకవర్గం లోని పొగాకు సాగు చేస్తున్న రైతులు నేడు రాజానగరం గౌరవ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నిన్నటి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని ఎమ్మెల్యే "బత్తుల" కలిసి రాజానగరం నియోజకవర్గంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, గిట్టుబాటు ధర, పొగాకు కొనుగోళు వంటి కీలక విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లడం, వారు సానుకూలంగా స్పందించి, త్వరలో పొగాకు రైతులకు అన్ని విధాల న్యాయం చేసి, పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన విషయం మీదట ఎమ్మెల్యే బత్తుల ను కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే "బత్తుల" వారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు రైతులు ఎదుర్కొంటున్న అన్ని విషయాలను శ్రద్ధగా విని, కూలంకుషంగా అధికారులతో చర్చించి, త్వరలో పొగాకు రైతుల ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, రైతులకు ముఖ్యంగా గిట్టుబాటు ధర కల్పించి పొగాకు కొనుగోళ్లు పెంచి న్యాయం చేస్తామని, కూటమి ప్రభుత్వం పొగాకు రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందన్న విషయం, జవీ గారు ఇచ్చిన హామీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల రైతులకు క్లుప్తంగా వివరించారు . ఈ సందర్భంగా పొగాకు రైతులు ఎమ్మెల్యే బత్తుల కు ధన్యవాదాలు తెలుపుతూ, దుస్సలువాతో చిరు సత్కారం అందజేశారు, ఈ కార్యక్రమంలో పొగకు రైతులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



## జక్కంపూడి రాజాపై మరో కేసు నమోదు



గోకవరంజూలై 2 6జి స్ బిఆర్ వార్త : రంగంపేట పోలీస్ స్టేషన్ ఎదుట ఏప్రిల్ 24న నిర్వహించిన ధర్నాతో ట్రాఫిక్కు అంతరాయం కలిగించారనే ఆరోపణపై మాజీ మీూా జక్కంపూడి రాజాకు ఆదివారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎ=ా కనిపే దుర్గ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేశారు. రాజా సహా మాజీ మీూా ాూ రెడ్డి, వీ.గోవిందరాజు, మాజీ్గాుజ్రా. రాంబాబులపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేశారు.

## ఏ ఐ ఇంజనీర్ గా అఖిలేష్ కు కెనడాలో కొలువు...



యు కొత్తపల్లి (జి ఎస్ బి వార్త ) ఏఐ ఇంజనీర్ గా మాల్తి అఖిలేష్ కెనడాలో కొలువు పొందాడు.కొత్తపల్లి మండలం కుతుకుడు మిల్లి గ్రామానికి చెందిన మాల్తి గంగాధర్ రావు, దేవి ల ప్రధమ కుమారుడు మాల్తి అఖిలేష్ కెనడాలో కోటి ఆరులక్షల సంవత్సర వేతనంతో ఏఐ ఇంజనీర్ గా కొలువు సంపాదించాడు.అఖిలేష్ విద్యాభ్యాసం ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు వివిఎస్ రెడ్డి పబ్లిక్ స్కూల్ లోను, ఇంటర్మీడియట్( ఎంపీసీ ) నారాయణ జూనియర్ కళాశాలలోనూ బి సి ఎ కాకినాడ ఆదిత్య జూనియర్ కళాశాలలోనూ అభ్యసించి ఎంసెట్ లో ర్యాంకు సాధించి సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో డేటా సైన్స్ పూర్తి చేశాడు.యూనివర్సిటీ క్యాంపస్ లో నిర్వహించిన ఇంటర్వ్యూలో ప్యాబ్రానిటిక్ కెనడా కంపెనీలో ఏఐ ఇంజనీర్ గా ఎంపికై కొలువు పొందడు దీనికిగాను కోటి ఆరు లక్షల రూపాయలతో సంవత్సరిక వేతనం పొందేలా ఆఫర్ లెటర్ పొందాడు.ఇంటి వద్ద ఉండి పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేలా కొలువు సంపాదించాడు.అఖిలేష్ తండ్రి మూగవాడు దర్జీగా మిషన్ కుట్టి కుటుంబాన్ని పోషిస్తూ అఖిలేష్ చదువుకు సహకారం అందించాడు.తల్లిదండ్రులు పెద్దగా చదువుకోన్నప్పటికీ అఖిలేష్ కు చిన్నతనం నుండి చదువుపై ఉన్న ఆసక్తితో ఈ స్థాయికి చేరాడని తల్లి దేవి పేర్కొంది. అఖిలేష్ ఈ స్థాయికి చేరడం పట్ల మిత్రులు బంధువులు సంతోషం వ్యక్తం చేశారు

## కొత్తపల్లి విద్యాధికారిబుర్రా వేణుగోపాల్ పదవీవిరమణ




యు కొత్తపల్లి జూలై 26(జి ఎస్ బి వార్త )కొత్తపల్లి మండల విధ్యాశాఖాదికారి (1) పదవీవిరమణ మహోత్సవంఆదివారం సురక్ష కళ్యాణ మండపంలో జరిగింది. కొత్తపల్లి మండల విద్యాధికారిగా సేవలందిస్తున్న బుర్ర వేణుగోపాల్ ఈయన 31వ తేదీన పదవీ విరమణ కానుండగా ఆదివారం ఉపాధ్యాయులు వేణుగోపాల్ పదవి విరమణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన మండల విధ్యాశాఖాధికారులు, విద్యాధి కారి స్నేహితులు,జిల్లా ఉప విధ్యాశాఖాదికారులు పాల్గొన్నారు.మండలం నుండి పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు హజరై వేణుగోపాల్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. తొలత వేణుగోపాల్ తో కలిసి పని చేసిన సహచర ఉపాధ్యాయులు వేణుగోపాల్ ఆదినుండి మంచి ఆలోచన జ్ఞానంతో ముందుండేవారని ఖాళీ సమయంలో చిత్రలేఖనతో కాలం గడిపే వారని పేర్కొన్నారు. ఉద్యోగ ధర్మంలో భాగంగా ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని పదవి విరమణ అనంతరం ఆయన కుటుంబంతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు స్ధానిక నాయకులు రావు చిన్నారావు,, ఆనాల సుదర్శన్,సురక్ష ఆసుపత్రి అధినేత జ్యోతుల శ్రీనివాసు ఎంఈఓ ను సత్కరించారు ఈ సందర్బంగా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం యం ఈ ఓ వేణుగోపాల్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపింది.టి యన్ యు స్ నాయకులు సిద్దాంతపు బెన్ జాన్సన్ , టి పెద్దబ్బాయి, సవరం వీర్రాజు,సత్యనారాయణ పాల్గొన్నారు.

## శిరస్త్రానం పై అవగాహన

యు కొత్తపల్లి జూలై 26 (జి ఎస్ బి వార్త )పిఠాపురం సర్కిల్ పరిధిలోని ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో,పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్,కొత్తపల్లి ఎస్ ఐ వెంకటేష్ సిబ్బందితో కలిసి, ఉప్పాడ బీచ్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు

ఈ సందర్భంగా సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రాణరక్షణలో హెల్మెట్ పాత్ర, అలాగే ట్రాఫిక్ నిబంధనలు, సేఫ్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రికాషనరీ మెజర్స్ గురించి వివరంగా అవగాహన కల్పించారు జరిగింది. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కావడం వల్లనే ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేసారు.ప్రజలు వినోదం కోసం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, మద్యం సేవించి బండి నడపరాదని అలా చేసినట్లయితే భారీ జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదం జరిగితే గాయపడిన వ్యక్తి మాత్రమే కాకుండా, అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల జీవితం కూడా తీవ్రంగా ప్రభావితమవుతుం దన్నారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ పూర్తి జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహన శోధకులు పాల్గొన్నారు



## రత్నగిరిపై ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం

### జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఈఓ నల్లం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై – 26 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రత్నగిరిపై ఆదివారం విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పెద్దగూడు గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక గురువు హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ విశేష కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన సుమారు 100 పారాయణ బృందాలు పాల్గొన్నాయి. ఈ ఆధ్యాత్మిక మహాక్రతువులో దాదాపు 1500 మంది స్త్రీ మూర్తులు,భక్తులు కలసి విష్ణు సహస్రనామాలను పారాయణం చేయడంతో సత్యదేవుని ధివ్యక్షేత్రం రత్నగిరి విష్ణు నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో నల్లం సూర్య చక్రధరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సమాజ శ్రేయస్సుకు, మానసిక ప్రశాంతతకు ఇటువంటి ఆధ్యాత్మిక పారాయణ కార్యక్రమాలుఎంతగానో దోహదపడతాయని, ఇంతపెద్ద ఎత్తున భక్తులు హాజరై పారాయణం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, దేవస్థాన అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

## సామర్లకోట లో "కార్డన్ అండ్ సెర్చ్"




సామర్లకోట, జూలై 26, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పీ ఏబిజి తిలక్ పర్యవేక్షణలో సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిర కాలనీ , బలుసులపేట లో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ ఆదివారం నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో డ్రోన్‌ను వినియోగించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్, సామర్లకోట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ కృష్ణ భగవాన్, సిబ్బంది, క్రైమ్ ఇన్స్పెక్టర్ అంకబాబు వారి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు మత్తు పదార్థాల దుష్పరిణామాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగం, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. నంబర్ ప్లేట్ లేని 12 వాహనాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అలాగే అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచనలు చేశారు. ఈగల్ డిపార్ట్మెంట్ సహాయంతో మత్తు పదార్థాలు సేవించిన వారిపై కూడా తక్షణ పరీక్షలు నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ కృష్ణ భగవాన్ ప్రజలను హెచ్చరించారు.

## మరిడమ్మ ఆలయానికి భక్తుల తాకిడి...



పెద్దాపురం, జూలై 26, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తుల తాకిడి తగిలింది. ఆషాడ మాస మహోత్సవాల్లో భాగంగా ఆదివారం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అయితే ఆలయానికి విచ్చేసిన భక్తులకు పులిహోర పంపిణీ సేవా కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారంభించారు. పెద్దాపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన సేవలో భాగంగా పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని పట్టణ జనసేన నాయకులు ధరణికోట యోహాను ఆర్థిక సహాయంతో ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మరిడమ్మ అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా వచ్చే భక్తులకు ఆకలి తీర్చే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. భక్తులకు ఆహారాన్ని అందించడం అత్యున్నత సేవ అని, ఈ కార్యక్రమానికి సహకరించిన ధరణికొట యోహాను ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా, భక్తుల సౌకర్యార్థం పులిహోరతో పాటు మజ్జిగను కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవా కార్యక్రమాలు కొనసాగించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పోలమర శెట్టి సత్తిబాబు, మాజీ కౌన్సిలర్ ఓబుల శెట్టి గున్ని, గౌరవ అధ్యక్షులు కటారి శీను, యువత అధ్యక్షులు లక్ష్మణ్ దివాకర్, పెదిరెడ్ల రామకృష్ణ పృద్వి సురేంద్ర, విజ్జపు రెడ్డిరాంబాబు, బెందులూరి స్వామి, మాట్టే ప్రదీప్, తుమ్మలపల్లి ఆనంద్, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని భక్తులకు సేవలు అందించారు. అలాగే ఆలయం వద్ద ఆలయ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

## శ్రీ అభయ త్రిశక్తి సత్తెమ్మ తల్లి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు

కాకినాడ, రూరల్ (జిఎస్ బి వార్త ) : ఆదివారం కాకినాడ రూరల్ మండలం చీడిగ లో శ్రీ అభయ త్రిశక్తి సత్తెమ్మ తల్లి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సి కర్రి పద్మశ్రీ నారాయణరావు, కాకినాడ రూరల్ టీడీపీ ఇంచార్జి పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరెడ్ల గోవింద్ గారు, పోనుగంటి మహేష్ , పితాని అప్పన్న , అడపా కృష్ణ , గీసాల శ్రీను, అడపా ఆదినారాయణ , శివ ప్రసాద్ , తాతాజీ , రాంబాబు , గవర శ్రీరాములు , అప్పారావు రావు , నక్క శ్రీనివాస్ , కుర్ర నాగేశ్వర రావు , ర్యాలి సతీష్ , తోట వేణు , రాయుడు శ్రీను , తాటిమళ్ల రమేష్ , మావులూరి సురేష్, ప్రజలు పాల్గొన్నారు.




## అడబాల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ...



సామర్లకోట, జూలై 26, జి ఎస్ బి వార్త : ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యం పూర్తిచేసుకుని ఇంటికి వచ్చిన పట్టణ తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు అడబాల కుమారస్వామి ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప ఆదివారం పరామర్శించారు. సామర్లకోట లోని ఆయన కుటుంబాన్ని సందర్శించి కుమారస్వామి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగు శ్రీకాంత్, బలుసు వాసు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఉప కారణాలు బహుకరణ



పెద్దాపురం, జూలై 26, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయయంలో ఆగస్టు 22నుండి 24వ తేదీ వరకు జరగనున్న ప్రథమ పవిత్రోత్సవములకు గానూ ఆలయానికి ధర్మకర్త ఎర్రమిల్లి సత్య వెంకట రమణ కుటుంబం రూ.36,245లు విలువ చేసే పవిత్రములు విరాళంగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ విశ్వేశ్వర, చంద్రశేఖర స్వామి అధికారి కె జగదీశ్వర రావు, దేవస్థానం ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఇంట్లో చోరీ...



పెద్దాపురం, జూలై 26, జి ఎస్ బి వార్త : పెద్దాపురం రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్ కృష్ణమూర్తి ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం. శనివారం రాత్రి జరిగిన ఈ దొంగతనంలో ఇంటిలోని బీరువాలో ఉన్న సుమారు 15 తులాల బంగారం, రూ.70 వేలు నగదు అపహారణ గురైనట్లు సంచారం. చోరీ ఫిర్యాదుతో సంఘటన స్థలానికి చేరుకుని పెద్దాపురం డీస్పీ ఏబిజి తిలక్, క్రైమ్ సీఐ అంకబాబు, పెద్దాపురం పోలీసులు చేరుకొని చోరీ పై ధర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సిబ్బంది విచ్చేసి ఆధారాలు సేకరించారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ ఫు , కరాటే, తైక్వాండో పోటీల్లో కరప మండలం విద్యార్థుల ప్రతిభ





కరప, జూలై 26:(జిఎస్ బి వార్త) : రాష్ట్రస్థాయి కుంఫు, కరాటే, తైక్వాండో పోటీల్లో కరప మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.మండపేటలో ఆదివారం నిర్వహించిన ఈ పోటీల్లో బాలికల కరాటే విభాగంలో బంగారు పతకాలు సాధించిన వారిలో లిపి . యష్మిత, సి హెచ్ . అంజలి, సి హెచ్ . యమునా, పి . హన్సిక, యూ . విష్నుశ్రీ, పి . రమాదేవి ఉన్నారు. అదే విభాగంలో లిపి . ప్రణతి, పి . ప్రియాంక, ఎన్ . లహరి, పి . కీర్తన, పి . రమ్యదేవి, పి . రమ్య రజత పతకాలు సాధించారు. బాలుర కరాటే కుమిటే (ఫైటింగ్) విభాగంలో జి . హరిచరణ్, వై . లిఖిల్, జి . రామ్‌చరణ్, ర్ . గీతిక్, ఎం . ఈశ్వర్ సాయి, పి . అభిజీత్ బంగారు పతకాలు సాధించారు. జి . కైలాష్, జి . ప్రశాంత్‌లి రజత పతకాలు సాధించారు. బాలుర కరాటే కటా విభాగంలో ఐ . హర్ష, సి హెచ్ . కార్తీక్‌లిలి బంగారు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో మరికొంత మంది విద్యార్థులు కూడా ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ యూ లోవరాజు తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థులకు శిక్షణ అందించిన కరాటే మాస్టర్ యూ . లోవరాజును వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ కార్యాలయంలో సీనియర్స్ కాంగ్రెస్ నాయకులు మెర్ల వీరయ్య చౌదరి,సాంబమూర్తి,టీడీపీ నాయకులు పట్టాభి, వైసీపీ నాయకులు శాఖ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

## తాళ్లరేవు సి హెచ్ సి సూపరిండెంట్ గా డాక్టర్ కే శ్రీకాంత్



తాళ్లరేవు (జిఎస్ బి వార్త) స్టానిక తాళ్లరేవు గవర్నమెంట్ హాస్పిటల్ సి హెచ్ సి లో డా.కే శ్రీకాంత్ ఏం.డి ., పీడియేట్రిషన్ చిన్న పిల్లల వైద్యులు సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా తోటి డాక్టర్స్ , హెచ్డీఏస్ డైరెక్టర్స్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సామర్లకోటలో సామాజిక సమస్యలపై సర్వే

### పట్టణ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో సమస్యల గుర్తింపు



సామర్లకోట, జూలై 26, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "సామాజిక శంఖారావం" కార్యక్రమంలో భాగంగా బలుసులపేట ప్రాంతంలో సామాజిక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సర్వే బృందం పరిశీలించి నమోదు చేసింది. బలుసులపేటలో ఉన్న సామాజిక మరుగుదొడ్లను మున్సిపల్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో అవి అస్తవ్యస్తంగా మారి వినియోగానికి అనుకూలంగా లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. వర్షాకాలంలో పారిశుధ్య సమస్యల కారణంగా అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బలుసులపేటలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టిన కళ్యాణ మండపం నిర్మాణం ఏడాదిన్నర గడిచినా బేస్‌మెంట్ దశకే పరిమితమైందని, పనులు వేగవంతం చేయాలని కోరారు. ఇందిరా కాలనీ, నీలమ్మ చెరువు గట్టు అభివృద్ధి పనుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని, కొంత ప్రాంతానికే అభివృద్ధి పనులు చేసి దళిత ప్రాంతాలను విస్మరించడంతో చెరువు గట్టు తుప్పలు, పొదలతో నిండిపోయి అధ్వాన్నంగా మారిందని స్థానికులు ఆరోపించారు. దళితపేటలోని తోట గోపాలకృష్ణ మునిసిపల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని వారు కోరారు. బలుసులపేట, ఇందిరా కాలనీ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సరిగా లేక చెత్తాచెదారం పేరుకుపోయిందని, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివారు ప్రాంతాల్లోని ఇళ్లకు కనీస రహదారులు, విద్యుత్ సౌకర్యాలు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో విషసర్పాలు ఇళ్లలోకి వస్తుండటంతో భయాందోళనలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సర్వేలో సామర్లకోట పట్టణ అభివృద్ధి వేదిక నాయకులు కరణం ఏడుకొండలు, దళిత నాయకుడు నేతల హరిబాబు, మహిళా సంఘం నాయకురాలు వరలక్ష్మి, కరణం గోవిందరాజు, ఐటీ వీరబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# 29న ఆధ్యాత్మిక పీఠంలో గురు పౌర్ణమి కి రంగం సిద్ధం

పిఠాపురం జూలై 26(జి ఎస్ బి వార్త )పిఠాపురం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా స్వామి అధ్యక్షతన ఈనెల 29న గురుపౌర్ణమి మహా సభ వైభవం గా నిర్వహించబడుతుందని తెలియచేసారు.బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపి అయిన పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా స్వామి దివ్యమైన పాదాలకు గులాబీ రేఖలతో సభ్యులు అందరూ పాదపూజ కార్యక్రమం నిర్వహిస్తారని ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్థామన్నారు సుమారు 5 వేల మంది సభ్యులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు కార్యక్రమానికి వచ్చిన వేలాది మందికి ఉచిత భోజన సౌకర్యం కల్పించడం జరిగినదని ఈ కార్యక్రమానికి మీరు వచ్చి, కార్యక్రమ విశిష్టతను విశ్వ మానవాళికి తెలియచేసి, పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా స్వామి మహోన్నతమైన శుభాశీస్సులు పొందాలని పిలుపు నిచ్చారు.

# కాకినాడ జిల్లా శాలివాహన సంఘానికి నూతన కమిటీ ఎన్నిక



కాకినాడ (జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా శాలివాహన సంఘ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు., సంఘ అధ్యక్షుడిగా టిళ్ళపూడి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఉబ్బిశెట్టి నారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను సంఘ రాష్ట్ర డైరెక్టర్ భీమాబత్తుల సత్యనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించి నిర్వహించారు.జిల్లా కమిటీలో ట్రెజరర్, ఉపాధ్యక్షులు, జాయింట్ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులుగా నక్కా శ్రీనివాసరావు, కోటిపల్లి సుబ్బారావు, వానపల్లి వెంకటరమణ, ఆకేటి రాంబాబు, వాసు, శివాజీ, గణేష్ ఎన్నికైనట్లు భీమాబత్తుల సత్యనారాయణ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పూర్తి సహకారం అందించిన మాజీ కమిటీ సభ్యులు పసలపూడి ప్రసాదరావు, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, బాబూరావుతో పాటు సంఘ గౌరవ నాయకులు పాపారావు, వీరభద్రం, విశ్వనాథం, ప్రకాష్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీ శాలివాహన సంఘం అభివృద్ధి, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని, సభ్యులందరినీ అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# ఆసరా చే పౌష్టిక రేషన్ కిట్స్ పంపిణీ.



కాకినాడ జూలై 26(జిఎస్ బి వార్త) ఆసరా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న 50 మంది చిన్నారుల సుమారు 60000 రూపాయలు విలువచేసే పౌష్టిక ఆహార రేషన్ కిట్లను ఆదివారం సాయంత్రం స్థానిక రేచర్ల పేట అంబేద్కర్ కమిటీ హాల్ లో ప్రముఖుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఒక విద్యార్థికి ఆర్థిక సహాయం రూపంలో 10000 వైద్య సేవ నిమిత్తం 5000 తోపాటు మహిళకు రైస్ బ్యాగును అందజేశారు ఆసరా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అలీమ్ కాకినాడ జిల్లా వివిధ రకాల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షుడు ఎస్కే వలీ భాష అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా ఏపీ ఎన్జీవోస్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పాదపర్తి మూర్తి బాబు పాల్గొని ప్రసంగిస్తూ పేదలకు ఆసరా ఆర్థికంగా ఉన్నవారికి ఏ విధమైన సమస్య ఉండదని ప్రభుత్వ ఉద్యోగులకి ప్రభుత్వం నుండి రావలసిన ఏ విధమైన ఆర్థిక సహకారం రాకపోగా సమస్యలను ఎదుర్కొంటున్నామని చెప్పారు. మాకు కూడా ఆసరా వంటి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు .ఆసరా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు ఎందరికో కొత్త జీవితాన్ని అందిస్తోందని చెప్పారు. మరొక అతిథి మేవా సంస్థ అధ్యక్షులు జవహర్ అలీ మాట్లాడుతూ విద్యా విభాగానికి చెందిన అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని శనివారం దేశ రాజధాని విద్యార్థులు సాధించిన విజయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ వారికి అభినందనలు తెలపాలంటూ హర్షధ్వానాలతో శుభాకాంక్షలు తెలిపారు .విద్యావ్యవస్థ బాగుంటే అన్ని బాగుంటాయని చెప్పారు దానికి ప్రాతినిత్యం వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు అందరూ కలిసి అవసరాలు సభ్యులుగా ఉండడం సమాజానికి మరింత శ్రేయస్కరమని ఆయన కొనియాడారు.

# ప్రపంచ మడ అడవుల దినోత్సవం సందర్భంగా కోరంగి వన్యప్రాణి అభయారణ్యం

### సీబీఈటీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహణ..



కాకినాడ,జూలై26:(జిఎస్ బి వార్త) : విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు రాయబారులుగా మారి, మడ అడవుల సంరక్షణలో చురుకుగా పాల్గొనాలని పర్యావరణ – అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే తెలిపారు. ప్రపంచ మడ అడవుల దినోత్సవం సందర్భంగా మడ అడవుల పర్యావరణ ప్రాముఖ్యత,వాటి పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆదివారం కోరంగి వన్యప్రాణి అభయారణ్యం -- సీబీఈటీ కేంద్రంలో కాకినాడ అటవీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పర్యావరణ ఉ అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతి లాల్ దండే ముఖ్య అతిథి గా విచ్చేయగా,రాజ మహేంద్ర వరం ప్రధాన అటవీ సంరక్షణాధికారి (జజఖీ) డా. టి. జ్యోతి,కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారి ఎన్. రామచంద్రరావు తదితరులు హాజరయ్యారు. ఈ మడ అడవుల పరిరక్షణ,పునరుద్ధరణ మరియు భావితరాల కోసం వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ,అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతి లాల్ దండే మాట్లాడుతూ.. మడ అడవులు తీరప్రాంతాలను తుఫాన్లు, సముద్ర కోత వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షించడంలో,జీవ వైవిధ్య పరిరక్షణలో,మత్స్య సంపద అభివృద్ధి లో మరియు వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు రాయబారులుగా మారి, మడ అడవుల సంరక్షణలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన విద్యార్థుల కోసం వ్యాస రచన, క్లే మోల్డింగ్, మ్యాంగ్రోవ్ ట్రెజర్ హంట్, చిత్రలేఖనం,క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, అభినందించారు.. అలాగే ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు పాల్గొన్న విద్యార్థులకు కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్, రేంజ్ ఆఫీసర్, శ్రీ కె. శ్రీనివాస్ (గ్రీన్ కార్ప్స్ ప్రతినిధి)అక్బర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ప్రతినిధి), శ్రీహర్ష (జీసీఎఫ్ ప్రతినిధి), జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.ఎస్. రేఖ, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్గిల్ వీరుల త్యాగం భారత జాతికి చిరస్మరణీయం"

### -- అమరవీరుల స్థూపం వద్ద అలయన్స్ క్లబ్ శరవణ ఘన నివాళులు



కాకినాడ, జూలై 26:(జిఎస్ బి వార్త) అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఆదివారం కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని కాకినాడ జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద అమర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. క్లబ్ అధ్యక్షులు యాళ్ళహొరత్నారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్ల స్మారకార్థం సభ్యులు పుష్పాంజలి ఘటించి, కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు హొయాళ్ళ రత్నారావు మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాలు, త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. క్లబ్ వ్యవస్థాపకులు హొదిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ, కార్గిల్ విజయ్ దివస్ అనేది కేవలం ఒక స్మారక దినం మాత్రమే కాదని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల పట్ల కృతజ్ఞతను చాటుకునే పవిత్రమైన సందర్భంగా అభివర్ణించారు. వారి త్యాగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవతో పాటు దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. జిల్లా చైర్మన్ హొఆర్. రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన విజయం దేశ చరిత్రలో చిరస్మరణీయమని, అమర వీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు హొయడవిల్లి మురళీధర్, వీ.డీ.జీ చిట్టూరి వీరవర ప్రసాద్, పడాల సూర్యనారాయణ రెడ్డి, పి. సేతు మాధవరావు, విజయదుర్గ ఆటో అసోసియేషన్ సభ్యులు పి. అప్పారావు, అనుసూరి కాశేవ, పి. రాజు, జష్ణ. మణికంఠ స్వామి తదితరులు పాల్గొన్నారు.హొచివరిగా క్లబ్ కార్యదర్శిహొదామిశెట్టి శ్రీనివాసరావు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కాకినాడ జిల్లా అధ్యక్షులు ఇమ్మంది లక్ష్మీ పార్థసారథి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఘనంగా కార్గిల్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ కాకినాడలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమై, ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని అమరవీరుల స్థూపం వరకు సాగింది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్గిల్ అమరవీరులకు నివాళులర్పిస్తూ దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు శ్రీ బిక్కిన విశ్వేశ్వరరావు గారు, బిజెపి రాష్ట్ర బిల్డింగ్ కమిటీ సభ్యులు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శులు చోడిశెట్టి రమేష్ , కుండల సాయి యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు పెండం శ్రీదేవి , ముసలిగంటి సురేష్ , దొడ్డి వీరేంద్ర , గౌతు చిన్నారావు, కర్రి సత్యనారాయణ రాజు , చెక్క రమేష్ పాల్గొన్నారు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏనుగుల లచ్చబాబు , జట్ల దుర్గా చైతన్య సాయి , జిల్లా ఉపాధ్యక్షులు ఓలేటి రాంబాబు , వాసం మధు , కర్రి వీరేంద్ర , భారతీయ జనతా పార్టీ నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అపూర్వ ధైర్యసాహసాలు, త్యాగాలు దేశ యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని, దేశభక్తి భావాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.




# అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు

### ఎంపీ గంటి హరీష్ మాధుర్




అమలాపురం జూలై, 26,(జిఎస్ బి వార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానని పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు మోటరైజ్డ్ వాహనాలను పంపిణీ చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల పదో తరగతి ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇతర అర్హతలను పరిశీలించి ఎంపిక చేసిన లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్ దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి కూటమి ప్రభుత్వం చేపడుతున్న విభిన్న ప్రతిభవంతుల సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి గురించి పాటు పడుతుందని తెలియజేశారు. దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్రవ్యాప్తంగా 1,800, కోనసీమ జిల్లాలో 70 మోటరైజ్డ్ స్కూటీల పంపిణీ ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గుడిపూడి నారాయణ స్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన మాట్లాడారు. దివ్యాంగుల స్వయం సమర్థత, ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 10 చొప్పున సుమారు 1,800 మోటరైజ్డ్ ద్విచక్ర స్కూటీలను పంపిణీ చేసిందని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు 10 చొప్పున మొత్తం 70 మంది దివ్యాంగులకు ఒక్కోటి సుమారు రూ. 1.20 లక్షల విలువైన మోటరైజ్డ్ స్కూటీలను ఉచితంగా అందజేసినట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా విద్య, ఉపాధి, ఉద్యోగం, వ్యాపారం తదితర రంగాల్లో స్వయం సమర్థులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని ఆయన తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించే దిశగా చర్యలు చేపట్టడం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపుకు ప్రాధాన్యం ఇవ్వడం, స్వయం ఉపాధి కోసం రుణాల కల్పన, రాష్ట్రవ్యాప్తంగా బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పార్లమెంటు సభ్యులు, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్, రామచంద్రపురం మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కలిసి విభిన్న ప్రతిభావంతుల మోటార్ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సమాజంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం పాటుపడాలి-- జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్ నైడియా దేవి సమాజంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి తెలిపారు. ఆదివారం అమలాపురం స్థానిక అంబేద్కర్ ఫంక్షన్ హాల్లో విభిన్న ప్రతిభావంతుల మోటార్ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే ధ్యేయంగా భావించి వాళ్ళ గుర్తింపు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. అదేవిధంగా ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కోసం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు వాళ్లకు అందజేయాలని అధికారులకు తెలియజేశారు. వికలాంగులు మనోధైర్యం ఆత్మస్థైర్యం పెంపొందించుకుని అన్ని రంగాలలో ముందుండాలని ఆమె తెలిపారు.

# చేనేత రంగ పితామహుడు ప్రగడ కోటయ్య ఆశయాలు చిరస్మరణీయం

### చేనేత కార్మికుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు భావితరాలకు ఆదర్శం

### - జిల్లా రెవెన్యూ అధికారి కె. భాస్కర్ రెడ్డి



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : చేనేత రంగ అభ్యున్నతి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేసిన చేనేత రంగ పితామహుడు స్వర్గీయ ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అధికారి కె. భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ లో జిల్లా ఆప్కో చేనేత శాఖ ఆధ్వర్యంలో ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, అధికారులతో కలిసి ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కె భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, చేనేత కార్మికుల హక్కులు, ఉపాధి, సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం దేశవ్యాప్తంగా చేనేత రంగానికి కొత్త దిశానిర్దేశం చేసిందన్నారు. ప్రగడ కోటయ్యను చేనేత రంగ పితామహుడిగా ప్రజలు గౌరవంగా పిలుచుకుంటారని పేర్కొన్నారు. 1945లో నాగ్‌పూర్‌లో మహాత్మా గాంధీ ఆశీస్సులతో అఖిల భారత హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్‌ను స్థాపించి, ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం సేవలందించడం ద్వారా చేనేత ఉద్యమానికి బలమైన పునాది వేశారని చెప్పారు. చేనేత కార్మికులకు నూలు సరఫరా, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు సహకార సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే చేనేత ఉత్పత్తులపై పన్ను రాయితీలు, చేనేత రిజర్వేషన్ చట్టం అమలు, విద్యుత్ రాయితీలు, సబ్సిడీలు వంటి అనేక సంక్షేమ చర్యలు అమలు కావడానికి ఆయన చేసిన కృషి విశేషమన్నారు. చేనేత కార్మికుల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధి మెరుగుదలకు ఆయన నేను ఉన్నాను అనే సందేశం ద్వారా చూపిన మార్గం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. చేనేత వృత్తి పరిరక్షణ, సంప్రదాయ కళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 1995 నవంబర్ 26న ప్రగడ కోటయ్య కన్నుమూసినప్పటికీ, చేనేత రంగ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయాయని, ప్రతి ఏడాది జూలై 26న ఆయన జయంతిని నిర్వహిస్తూ నివాళులర్పించడం ద్వారా ఆయన ఆశయాలను స్మరించుకోవడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. పెద్దిరాజు, డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి.టి. నాయుడు, చేనేత నాయకులు పి. లాలయ్య, మండపేట చేనేత సహకార సంఘం కార్యదర్శి వి. గణపతి, చేనేత శాఖ అధికారులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొని స్వర్గీయ ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.